వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 6 మార్చి 2023


## శిల్పారామంలో అలరించిన జానపద నృత్యాలు

కడప కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త:




శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శన వీక్షకులను అలరించాయి. వీసా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదికపైన బద్వేల్ కిరణ్ స్కూలు విద్యార్థులు పల్లె, జానపద నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం శిల్పారామం పరిపాలనాధికారి పి.శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు శిల్పారామం చక్కటి వేదికని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు నృత్యం, ఆట, పాటలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## యువగళం పాదయాత్రతో వైసిపిలో వణుకు

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి మార్చి 5, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంలో వణుకు పుట్టిందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు ఆదివారం పుంగనూరు మరియు పీలేరు నియోజకవర్గాల్లో సాగుతున్న నారా లోకేష్ బాబు పాదయాత్రలో రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు పాదయాత్రలో ప్రజల స్వచ్ఛందంగా భారీగా పాల్గొంటున్నారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు

# ప్రతి ఒక్కరికీ వ్యాయామం తప్పనిసరి..

### – జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.నాగరాజు





కడప, మార్చి 5, ప్రభాతవార్త:

ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ మార్చి 8వ తేదీ జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఆరోగ్యంతో కుటుంబ సౌభాగ్యం ఏర్పడుతుందని మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.కె.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తపోటు, డయాబెటీస్, క్యాన్సర్ వ్యాధులు శారీరక శ్రమ లేకపోవడం వలన, సరైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోక పోవడం వలన వస్తాయన్నారు. కావునా ప్రతి ఒక్కరూ రోజూ ఉదయం శారీరక శ్రమతో కూడిన వ్యాయామం అయిన సైకిల్ తొక్కడం, వాకింగ్ చేయడం వలన రక్తపోటు, డయాబెటీస్ వ్యాధులను నియంత్రించవచ్చున్నారు. వీటి ద్వారా ఆరో గ్యం మెరుగు పడుతుందని గుండెకు ఆక్సిజన్ కలిగిన రక్తాన్ని సరఫరా చేయుటకు ఉపయోగ పడుతుందన్నారు. కోటిరెడ్డి సర్కిల్ నుంచి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.నాగరాజు సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీకి డా.ఎ.ఉమామహేశ్వర్‌కుమార్ డిప్యూటీ డీఎంహెచ్‌వో, డా.శశిభూషణ్‌రెడ్డి ప్రోగ్రాం అధికారి, డీఎంపీసి.రెడ్డి, ఎన్‌సీడీ ఆర్‌బీ ఎస్‌కే, ఎం.ప్రమీలాదేవి డీఎంఈవో, మనోరమ జిల్లా మలేరియా అధికారి, అరుణకుమారి డీపీఎన్, అర్బన్‌పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మలుపులు తిరుగుతున్న

# పోలికొండల అక్రమాలు



పోలికొండలను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీషా (ఫైల్)

- గుట్టుచప్పుడు కాకుండా 10 ఎకరాలకు పైబడి ఆన్‌లైన్
- అనుమతులు లేకుండా సబ్‌డివిజన్
- సచివాలయాన్ని ఎలా తరలించారు?
- నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారు?
- కలెక్టర్ ఆదేశాలతో అసిస్టెంట్ డైరెక్టర్ సమగ్ర విచారణ

రాజంపేట అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త

పోలికొండల్లో జరిగిన అక్రమాలపై కలెక్టర్ విచారణతో మలుపు తిరుగుతోంది. కలెక్టర్ విచారణతో రంగంలోకి దిగిన సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరింత లోతుకు వెళ్లి విచారించారు. ఈ విచారణలో పలు అక్రమాలు బయటపడ్డాయి. అనధికారిక సబ్‌డివిజన్‌లు వెలుగు చూశాయి. అసలు పోలి సచివాలయ నిర్మాణానికి అధికారికంగా స్థలమే కేటాయించలేదు. సుమారు 10 ఎకరాలు పైబడి ఇద్దరు తహశీల్దారు ఆన్‌లైన్ చేశారు. వివరాల్లోకి వెళితే 2 రోజుల పాటు రాజంపేటలో విచారించిన సర్వేశాఖ ఎడి, ఇన్‌స్పెక్టర్‌లు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు సమాచారం. స్థానిక తహశీల్దారుకు, మండల సర్వేయర్ ప్రమేయం లేకుండానే నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. సర్వేనంబరు 1774లో చంద్రశేఖర్‌రెడ్డి అనే తహశీల్దారు అక్రమంగా ఆన్‌లైన్ చేసినట్లు తెలిసింది. సర్వేనంబరు 1802లో మరొక తహశీల్దారు సుమారు 5 ఎకరాల భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసి ఆ తర్వాత సిసిఎల్‌ఎ విచారణకు ఆదేశించడంతో గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్‌లో నుంచి తొలగించినట్లు సమాచారం. అసలు పోలి రెవెన్యూ గ్రామంలో 831 సర్వేనంబరును సబ్‌డివిజన్ చేసేందుకు ఆర్‌డిఓ అనుమతి ఇవ్వలేదు. అయితే ఇద్దరు తహశీల్దారుల హయాంలోనే సర్వేయర్ గురవయ్య, ఇద్దరు ఎడిలు సబ్‌డివిజన్ చేసినట్లు తెలిసింది. సబ్‌డివిజన్ చేసింది సర్వేయర్ అయితే అక్రమంగా వెబ్‌ల్యాండ్‌లో ఎంట్రీ చేసింది తహశీల్దారులు. ఇకపోతే అసలు పోలి పంచాయతి గ్రామ సచివాలయాన్ని చిట్వేలి రోడ్డు నుంచి సీతారాంపురంకు వెళ్లే చిన్నిల్లుగారిపల్లె వద్ద నిర్మించాలని ఎవరు అధికారికంగా అనుమతి ఇచ్చారు. అక్రమంగా ఒకరిపేరుతో ఆన్‌లైన్ ఉన్న స్థలంలో సచివాలయాన్ని నిర్మించేందుకు పంచాయతిరాజ్‌శాఖ అధికారులకు ఎవరు అనుమతులు ఇవ్వలేదని తెలుస్తోంది.

ఇదిలా ఉండగా అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో ఎక్కించిన రికార్డులను పరిశీలిస్తే 1774/1లో 1.50 ఎకరాలు, 1774/3లె 1.50 ఎకరాలు, 1774/4లో 1.50 ఎకరాలు కలిపి ఒకే ఖాతాలో ఉన్నాయంటే అధికారులు అక్రమాలకు ఎలా సహకరించారో అర్థం చేసుకోవచ్చు. అలాగే 1802/3, 4, 5లో 4.68 ఎకరాలు, అలాగే 1563/4 సర్వేనంబరులో 3 ఎకరాలు, 1739/3లో 1.50 ఎకరాలు, 1739/5లో 1.50 ఎకరాలు ఈ భూములన్ని కలిపి 10.18 ఎకరాలు ఒకే ఖాతా నంబరులో (20000603) ఎక్కించి ఉండడం విశేషం.

### కేంద్రియ విద్యాలయానికి పోలిలో స్థలం కేటాయింపు

కేంద్రియ విద్యాలయానికి పోలి గ్రామ పొలంలో 1802లో 3 ఎకరాలు. 1813లో 4.5 ఎకరాలతో పాటు మరికొంత భూమిని కేటాయించినట్లు తెలుస్తోంది. ప్రతిపాదనలను కలెక్టర్‌కు పంపినట్లు తెలిసింది. కలెక్టర్‌కు నివేదిక వెళ్లిన తర్వాత శనివారం కేంద్రియ విద్యాలయం అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించినట్లు సమాచారం. దీంతో ఈ స్థలమే కేంద్రియ విద్యాలయానికి దాదాపు ఖరారు కావచ్చని అధికారికవర్గాల ద్వారా తెలిసింది.

# బసినికొండలో భారీ అగ్నిప్రమాదం





మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణం బసినికొండలోని దర్గా వద్ద ఉన్న కార్లషెడ్లలో అగ్ని ప్రమాదం జరిగి రూ.25లక్షలు విలువ చేసే కార్లు కాలిపోయాయి. సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు, అగ్నిమాపక అధికారులు కథనం మేరకు బసినికొండలో పట్టణానికి చెందిన మక్బూల్, మహబూబ్‌బాషా కార్ల మెకానిక్ షెడ్లు నిర్వహిస్తున్నారు. వీరి పక్కనే రమణ లారీ బిల్డింగ్‌షాపు పెట్టకొన్నారు. ఆదివారం వీరిషాపుకు సమాపంలోని మైదానంలో ఉన్న చెత్తను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి వెళ్ళిపోయారు. ఈ మంటలు ఒక్కసారిగా పక్కనే ఉన్న కార్ల షెడ్లలోకి వ్యాపించాయి. ఆదివారం కావడంతో మెకానిక్‌షెడ్ మూసివేసి యజమానులు ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో ప్రమాదం జరిగింది. షెడ్లల్లో ఉంచిన నాలుగు కార్లు పూర్తిగా కాలిపోగా, మూడుకార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మక్బుల్‌కు చెందిన కార్లు పూర్తిగా కాలిపోయింది. ఈ షెడ్డు పక్కన ఉన్న మహమ్మద్, రమణకు చెందిన షెడ్లకు మంటలు వ్యాపించాయి. అప్పటికే విషయం తెలుసుకొన్న అగ్నిమాక ఇన్‌చార్జ్ అధికారి పురుషోత్తం నాయుడు తన సిబ్బందితో వెళ్ళి మంటలను అదుపుచేసేందుకు ప్రయతించారు. ఆయిల్‌కు మంటలు అంటుకోవడంతో మంటలు అదుపులోకి రాకపోగా నీరు అయిపోవడంతో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మూడు ట్యాంకర్లతో నీరు తెప్పించి అగ్ని మాపక అధికారులకు సహకారం అందించడవంతో గంటపాటు శ్రమించి మంట లను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.20లక్షలు విలువ చేసే కార్లు రూ.5లక్షలు విలువ చేసే షెడ్లు కాలిపోయి ఉండవచ్చునని ప్రాథమిక అంచనా వేశారు. షెడ్ల యజమానులు అందుబాటులో లేకపోవడంతో ప్రాథమిక అంచనా వేశారు. యజ మానులు అందుబాటులోకి వస్తే పూర్తి నష్టం అంచనా వేయనున్నట్లు తెలిపారు.

## కాసులు కురిపిస్తున్న కనకాంబరం

### రైతులను ఆదుకొంటున్న తోటలు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



కనకాంబరం పూల తోటలను సాగు చేసిన రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తమ వ్యవసాయ పొలాలలో బోర్ల కింద కొందరు రైతులు ఈ పంటను పండిస్తున్నారు. గత మూడేళ్లుగా వర్షాలు అరకొరకగానే పడుతుండడంతో బెంగుళూరు తదితర ప్రాంతాలకు వలసల బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది వర్షాలు ముందుస్తుగా కురుస్తుండడంతో రాబోయే మున్నందు వర్షాలు బాగా పడుతాయన్న భావనతో వలసవెళ్లిన రైతులు తిరిగి గ్రామాలకు చేరుకొని వారికి తోచిన పంటలను వేసుకొంటున్నారు. ఇటీవల పడిన వర్షాలకు బోర్లులో అరకొరగా నీళ్ళు వస్తున్న రైతులు పాడి ఆవులకు గడ్డి, కొంతభూమిలో కనకాంబరం సాగు చేసుకొంటూ బ్రతుకు బండిని లాగిస్తున్నారు. ఈ పంటను ఒక్కసారి సాగు చేస్తే సుమారు ఐదేళ్ళపాటు సాగుతోపాటు అదిక ఆదాయం రావడం జరుగుతుంది. ఈ కనకాంబరం సాగును బార్లపల్లి, అంకిశెట్టిపల్లి, వేంపల్లి, చీకలబైలు తదితర ప్రాంతల్లోని రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. ఈకనకాంబరం తోటలకు రసాయన మందులు తక్కువగా వాడుతున్నట్లు సేంద్రియ ఎరువులుతో ఈ పంటను సాగుచేయవచ్చునని రైతులు అంటున్నారు. సుమారు ఏడాదిలో 8నెలలపాటు పూలు పూస్తుంటాయి. సుమారు 10కుంటల్లోని సాగుకు రూ.లక్ష వరకు ఆదాయాన్ని పొందుతున్నట్లు రైతులు తెలియజేశారు. ఈ పూలను నాలుగురోజులకు ఓసారి లేదా వారానికి ఒక్కసారి పూవ్వును కోసినా నిల్వ వుంటాయని రైతులు చెబుతున్నారు. కోసిన ఈపూలను మదనపల్లెలోని పూల మండీ లకు, కడప, తిరుపతి, కావలి, బెంగుళూరు, చెన్నై, రాయచోటి తదితరం ప్రాంతాలకు తరలించి పూలను విక్రయించడం జరుగుతుంది. పెళ్లిళ్ళ సమయంలో కిలో రూ.100నుండీ రూ.1700ల వరకూధరలు పలుకుతుంటాయి. కొంత మంది రైతులు పూలు కోత సమయంలో ఎండిపోవడంతో చేసిది లేక ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తున్నారు.

# సైబర్ నేరాలపై న్యాయవిజ్ఞాన సదస్సు

పుల్లంపేట, మార్చి 4 ప్రభాతవార్త

సైబర్ నేరాలపై పుల్లంపేట మండల కేంద్రంలోని శివాలయం ఆవరణంలో న్యాయవిజ్ఞాన సదస్సును ఎన్‌ఎల్‌ఎస్‌ఎ, ఎపిఎస్‌ఎల్‌ఎస్‌ఎ, డిఎల్‌ఎస్‌ఎ ఆదేశాల మేరకు ఛైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటి, నందలూరు మెజిస్ట్రేట్ కె.లత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా సైబర్‌క్రైమ్ అగైనెస్ట్ స్టూడెంట్ పైన ఈ న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ టెక్నాలజిని అధికంగా వాడడం వల్ల నేరాలను ఆహ్వానిస్తున్నారని, అత్యాస సైబర్‌నేరాలను ఆహ్వానించేటట్లు చేస్తుందని వివరించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రాం, సోషల్‌మీడియా ను ప్లాంటాంగా చేసుకొని సైబర్‌నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్సనల్ ఫోటోలు, పర్సనల్ ఇన్‌ఫర్మేషన్ ఏది కూడా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేయకూడదని తెలిపారు. సైబర్ నేరస్తులు పర్సనల్ ఫోటోను వారి ఆధీనంలోకి తీసుకొని బెదిరించడం, డబ్బు అడగడం చేస్తారని తెలియజేశారు. అనవసరమైన లింకులు చాలా వస్తుంటాయని, ఆ లింక్ మీద బహుమతి కోసమని ఓపెన్ చేస్తే మన అకౌంట్‌లో డబ్బులు ఖాళీ అవుతాయని వివరించారు. పిల్లలు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో పబ్జి తదితర గేమ్‌లు ఆడరాదని, అలా ఆడడం వల్ల మన అకౌంట్‌లో డబ్బులు పోతాయని అంతేగాకుండా నేరాలను ఆహ్వానించినవారు అవుతారని తెలియజేశారు. తెలియనివారితో చాటింగ్ చేయడం వారికి పర్సనల్ ఫొటోస్ షేర్ చేయడం, ఒటిపి, పాస్‌వర్డ్ చెప్పడం చేయకూడదని కూడా ఆమె కోరారు. మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైనప్పుడు ఏమి చేయాలో అన్ని విషయాలను ఆమె తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు మహిళలకు సంబంధించి ఫిర్యాదులు బాక్సు ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఈ సదస్సులో తహశీల్దారు నరసింహకుమార్, డిప్యూటీ తహశీల్దారు ప్రసన్న, రూరల్ సిఐ పుల్లయ్య, ఎంపిడిఓ ప్రకాశం, లాయర్లు నరసింహులు, ఆనంద్‌కుమార్, మహ్మద్‌అలీ, ఎస్ఐ సుబ్బారెడ్డి, కోర్టు సిబ్బంది, అంగన్వాడి సూపర్‌వైజర్ మణెమ్మ, వారి సిబ్బంది, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# రాంప్రసాద్‌రెడ్డి సుడిగాలి పర్యటన

రాయచోటి మార్చి 5, ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గంలో టిడిపి యువ నాయకులు లిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి ఆదివారం సుడిగాలి పర్యటనతో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాయచోటి మండలం దూలవారిపల్లి నలమల్ల కొండారెడ్డి చిన్నాన్న ఓబుల్ రెడ్డి ఇచ్చిన విందుకు హాజరై అక్కడ ప్రజలతో మమేకమయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత రాయచోటిలో చక్క గోపీనాథ్ విందులో పాల్గొన్నారు. అలాగే చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు గ్రామం జంగంపల్లిలో జరిగిన బొజ్జ చిన్న ఆదినారాయణ ఇచ్చిన విందులో పాల్గొని అక్కడ ప్రజలను చిరునవ్వుతో పలకరించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . దిగువ అబ్బ వరం పంచాయతీ కమ్మపల్లిలో జరిగిన బోనాల సందర్భంగా అబ్బూరి బ్రదర్స్ లక్ష్మీనారాయణ ఎన్నారై నాగార్జున నాయుడు ఏర్పాటు చేసిన ఇందులో పాల్గొన్నారు. ఆరోగ్యంతో బాధపడుతున్న మర్రిపల్లె ఈశ్వరయ్య దిగువ గొట్టివీడు పంచాయతీ జంగంపల్లెకు చెందిన ఈశ్వరయ్య ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పేద ప్రజల కష్టాలు తీరతాయని రాంప్రసాద్ రెడ్డి ప్రజలను కోరారు కావున , తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, కార్యకర్తలు, ప్రజలు, నాయకులు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మార్చి 13న జరిగేఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పీలేరులో యువగళం పాదయాత్రలో నారాలోకేష్





పీలేరు, మార్చి 5 ప్రభాతవార్తః

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష యువగళం పాదయాత్ర 35 వ రోజు పీలేరుకు చేరుకుంది. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పూర్తై ఆదివారం ఉదయం 10గంటలకు అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని పీలేరు పట్టణశివారు ప్రాంతంలోని భాస్కర ఐటీఐ కళాశాల వద్దకు చేరుకోగానే తెదేపా అభిమానులు, కార్యకర్తలు నారాలోకేష్‌పై పూలవర్షం కురిపించి స్వాగతం పలికి ఆహ్వానించారు. మధ్యాహ్నం ఐటీఐ సమీపంలో భోజన విరామం తరువాత సాయంత్రం 4గంటలకు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పీలేరు చిత్తూరు రోడ్డులోని భాస్కర ఐటీఐ సమీపంలోకి తెదేపా కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వివిధ మండలా నుంచి భారీగా ద్విచక్ర వాహనర్యాలీ చేశారు. ఈకార్యక్రమంలో నారాలోకేష్ వెంట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లాబాబు), పీలేరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వందలాది మంది పోలీసులు బందోబస్తు లో పాల్గొన్నారు. పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును పర్యవేక్షించారు.


ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు ఇవ్వాలి IIలో

ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలి:జెవివి IIలో

సుప్రీంకోర్టు ప్రకారమే ఎన్నికల అధికారి నియామకం చేపట్టాలి IIలో

ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు IIలో

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కడప, మార్చి 5, ప్రభాతవార్త:




కడప పట్టణంలోని ప్రెస్‌క్లబ్ నందు లోకాసంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. లోకా సంస్థ హ్యూమన్ రైట్స్ ఫౌండర్, నేషనల్ ఛైర్మన్ జి.పి.నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీజీబీ రీజనల్ మేనేజర్ శ్రీదేవి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్, మెప్మాపీడీ రామ్మోహన్‌రావు, శివ శివాని ఇ.ఎం స్కూలు కరస్పాండెంట్ రమణీ, పది రూపాయల డాక్టర్ నూరి ప్యారీ, మెప్మా పీఎంఎం హరిప్రసాద్, వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవీ మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించే దిశలో పయనించాలి అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. అన్నిరంగాల్లో రాణిస్తున్న మహిళలకు బెస్ట్ హ్యూమానిటేరియన్ అవార్డు-2023 ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్యస్వామి, లోకాసంస్థ హ్యూమన్ రైట్స్ ఏపీ రాష్ట్ర సీఈవో సురేష్, జాయింట్ సెక్రటరీ రాము, కడప జిల్లా జనరల్ సెక్రటరీ శివ, సెక్రటరీ ఉదయ భాస్కర్, మహిళా విభాగ ఛైర్‌పర్సన్ విజయమ్మ, జనరల్ సెక్రటరీ సుధామని, కడప పట్టణ మహిళా విభాగ ఛైర్‌పర్సన్ లక్ష్మీ భవాని, రాష్ట్ర యువజన మహిళా విభాగ జనరల్ సెక్రటరీ కీర్తి, సభ్యులు సుమలత, శారదా, సుధీర్‌కుమార్, మేరీ, జాహ్నవి, వాణి, శాంతకుమారి, సుజిత,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నేడు వైసిపి శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం

సిద్దవటం, మార్చి 5, ప్రభాతవార్త:

రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి నిర్వహించే సమావేశానికి వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు హాజరవ్వాలని జేసీఎస్ మండల సచివాలయ కన్వీనర్ చింతకుంట రాజశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సమావేశాన్ని మండలంలోని మూలపల్లి జడ్పీటీసీ అతిథిగృహంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నామన్నారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలపై మండల వైసీపీ నాయకులు, ఓటర్లతో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి సమావేశాన్ని నిర్వహించనున్నారన్నారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## టీడీపీ కార్యకర్తకు తాళిబొట్టు అందజేత

సిద్దవటం, మార్చి 5, ప్రభాతవార్త:



సిద్దవటం మండలంలోని మంగన వాండ్లపల్లె టీడీపీ కార్యకర్త లేవాకు గంగ య్య, సంధ్యల వివాహానికి తాళి బొట్టు, పసుపు, కుంకుమ, జాకెట్టును ఆదివారం రాజంపేట పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్య దర్శి నాగమునిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో చిన్నప్పరెడ్డి, రామయ్య, ఓబినేని శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కొండయ్య, సుబ్బారెడ్డి, చిన్న సుబ్బ రాయుడు పాల్గొన్నారు.

## ఒకే రోజు రెండు వేర్వేరు ప్రమాదాలు

### - అక్కడికక్కడే ఒకరు మృతి

కమలాపురం, మార్చి 5, ప్రభాతవార్త:



కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం కడప-తాడిపత్రి హైవేపై వల్లూరు వద్ద కొప్పోలి క్రాస్ సమీపంలో ఉదయం 6.50 గంటల ప్రాంతంలో బాయిలర్ కోళ్ల లోడుతో పుంగనూరు నుంచి ఎర్రగుంట్ల వెళ్తున్న మినీ లారీ అదుపు తప్పి పక్కనే ఉన్న కంప చెట్లలోకి పల్టీలు కొట్టి డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలతో ప్రాణాపయం లేకుండా బయట పడ్డారు. ఇది ఇలా ఉండగా ఇదే రోజు వల్లూరు సెంటర్‌లో ఒక వాహన దారుడు సురేంద్ర(30) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందడంతో వల్లూరు పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఓబులవారిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:

ఆదివారం 7 గంటల సమయంలో తిరుపతికి వెళ్తున్న కారు, తిరుపతి నుంచి కడపకు వెళ్తున్న బస్సు ఢీకొనడంతో కారులోని ఓబులవారిపల్లె మండలం ముదినేపల్లి గ్రామానికి చెందిన మధు(22) బైకులో ప్రయాణిస్తుండగా రెండు ఢీకొనడంతో వెనక నుంచి వస్తున్న మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో మృతుల కుటుంబాల రోడ్డున పడడమే కాకుండా బంధువు లకు కన్నీరు మిగులుస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నాసిరకంగా రోడ్లు, గ్రామాలకు శాపాలు

ఓబులవారిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగంపేట పంచాయతీ అయ్యపురెడ్డిపల్లె, కొత్తపేట గ్రామాల్లోని వీధులు అటు ఏపీఎండీసీ నిధులతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి గతంలో, ఇటీవల 2021, 22 సంవత్సరాల్లో సీసీ రోడ్లు నిర్మించడం జరిగింది. అయితే ఈ గ్రామాల్లో నాసిరకంగా సీసీ రోడ్లు గ్రామాలకు శాపాలుగా మారాయని పలువురు విమర్శిస్తున్నారు. సంబంధిత సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు నాసిరకంగా సిమెంటు, ఇసుక పిచికారి చేయడంలో చేతివాటం ప్రదర్శించారనే విమర్శలు లేకపోలేదు. రోడ్ల నాణ్యతపై గతంలో కూడా వార్తాకథనాలు రాసినా పై అధికారులకు ఎరవేసి బిల్లులు చెల్లించుకున్నారే తప్ప నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలిచ్చి రోడ్లు నాసిరకంగా వేయడంతో కంకర బయట పడి రోడ్లు బీటలు వారుతున్నాయి. అదే విధంగా కొత్తమంగంపేటలో లక్షలాది రూపాయలు వెచ్చించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినా గత 50 సంవత్సరాల క్రితం వేసినట్లు దర్శనమివ్వడం ఆశ్చర్యం వేస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయలు ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఖర్చు చేస్తున్నా అవి అంతంత మాత్రంగానే అభివృద్ధి పనులు చేస్తూ అధికారులు, నాయకులు జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయియి. ఇటీవల వేసిన రోడ్లు కూడా ఏళ్ల తరబడి వేసినట్లు కనిపించడం ఏమాత్రం రోడ్ల మరమ్మతుల్లో నాణ్యత చూపారనే అనుమానాలు లేకపోలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు, నాయకులు స్వలాభాలకు లోనై బిల్లులు చేసి పబ్బం గడుపుకున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత పర్యవేక్షణాధికారులు సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరిగేటప్పుడు పర్యవేక్షించి వాటి నాణ్యతా ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పనులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల నూతన కార్యవర్గం ఎంపిక

కడప వైద్యవిభాగం, మార్చి 5, ప్రభాతవార్త:



కడప నేక్‌నామ్ కళాక్షేత్రంలో ఆదివారం వైఎస్ఆర్ కడప జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల అధికారి వి.నాగమునిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల పర్యవేక్షకులు జి.సుబ్బారెడ్డిలు కలిసి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కడప బ్రాంచిలోని సంఘ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ తాలూకా, మండల యూనిట్ల కార్యవర్గ సభ్యులు సుమారు 400 మంది హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులందరి ఆమోదంతో ఎన్నికల అధికారి సభాముఖంగా ప్రకటించారు. అధ్యక్షులు కె.చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామమూర్తి నాయుడు, గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యవర్గ అధ్యక్షులు నాగమునిరెడ్డి, సహాధ్యక్షులు రాధాకృష్ణ, కోశాధికారిగా నాగేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బాల ఎల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా శ్రీనివాసులు, రంగనాయకులు, చెంచురెడ్డి, సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా సుబ్బరాయుడు, నెల్సన్ విజయ్‌కుమార్, మేకల సుబ్బరాయుడు, అపూర్వ సుందరి, దేవదానం, ఉమామహేశ్వర్, దేవరాజు, యానాది, జాయింట్ సెక్రటరీగా సుబ్బరాయుడు. ఈశ్వరరావు, బాల సుబ్రమణ్యం, వెంకటయ్య, సత్యరాజు, పార్వతమ్మ, రామసుబ్బారెడ్డి, నాగరత్న ఆచారి, చలపతి గౌడ్, మల్లయ్య, సుభాన్, ఎల్లారెడ్డి, నాగయ్య, రవీంద్రబాబురావుతో పాటు 30 మంది ఈసీ ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది.

## సుప్రీం కోర్టు ప్రకారమే ఎన్నికల అధికారి నియామకం చేపట్టాలి

### - రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల తీర్మానం

కడప వైద్యవిభాగం, మార్చి 5, ప్రభాతవార్త:




ఎన్నికల అధికారిని అధికార పార్టీలు తమ ఇష్టానుసారంగా నియమించుకునే పద్ధతికి స్వస్తి పలకాలని ఎన్నికల సంఘాన్ని ఎలా నియమించాలో సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసిందని దాని ప్రకారం నడుచుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్‌సీపీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారి కార్యాలయంలో సుప్రీం తీర్పు నేపథ్యంలో భారతదేశం - ఎన్నికలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు బీసీ రాష్ట్ర నాయకులు అవ్వారు మల్లికారఉ్జన, రాయలసీమ ఎస్సీ ఎస్టీ ఫోరం జేవీ రమణ, జనతాదళ్ పార్టీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, లోక్ సత్తా నాయకులు కృష్ణయ్య, సీపీఐ నాయకులు బాదుల్లా, సీపీఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు డబ్బ్యూ రాము, న్యాయవాదులు అలీఖాన్, రాఘవరెడ్డిలు, మాట్లాడుతూ ఎన్నికల అధికారి నియామకం ఎలా నియమించాలి అన్న దానిపై సుప్రీం కోర్టు తీర్పు నిచ్చిందని అందులో ఎవరెవరు ఉండాలో వివరించిందని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలత ఉంటే ఎవరినైనా నియమించగలరని ఇలాంటి వ్యవస్థ మారాలని వారు కోరారు. ఎన్నికల సంఘానికి నిధులు కూడా కన్సాలిడేటెడ్ ఫండ్ కింద రావాలి తప్ప కేంద్ర ప్రభుత్వాల కింద ఉండకూడదని చెప్పిన తీర్పును స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

## దిగువ అబ్బవరం గంగమ్మ జాతర విందు

రాయచోటి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:

మండలంలోని దిగువ అబ్బవరం పంచాయతీ, కమ్మలపల్లెలో ఆదివారం జరిగిన గంగ జాతర సందర్భంగా గుర్రం సుబ్బయ్యనాయుడు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు పాల్గొని విందును స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లపు వాసుదేవ, మాజీ ఉప సర్పంచ్ బసయ్య, రియల్ ఎస్టేట్ సుధాకర్, మానస హోటల్ అధినేత బత్తిని శ్రీని వాసరెడ్డి, గురుగుపల్లి రెడ్డయ్య, స్టాంపుల రమణ, గున్నికుంట్ల వెంకటరామరాజు, గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు, కసినేని విశ్వనాథ నాయుడు, రియల్‌ఎస్టేట్‌రెడ్డి శేఖర్‌రెడ్డి, శివయ్య, శివాజీ పాల్గొన్నారు.

## అబ్బయ్యగారి కృష్ణకు ఎమ్మెల్యే నివాళి

కమలాపురం, మార్చి 5, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని నాయీబ్రాహ్మణ వీధిలో కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన అబ్బయ్యగారి కృష్ణ(56)కు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు రాష్ట్ర హార్టీకల్చరల్ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మహ్మద్ సాదిక్, మస్తానయ్య, గఫార్ బాషా, మోనార్క్, అల్లె రాజారెడ్డి పాల్గొన్నారు.

## కారు ఢీకొని కొరియర్ బాయ్ మృతి

సంబేపల్లి మార్చి 5, ప్రభాతవార్త



ఒక ప్రక్క చదువుకుంటూ మరోపక్క చిన్నప్పుడే తల్లిదండ్రులు కోల్పోయిన తన ముగ్గురు తమ్ముళ్లను పోషించుకుంటూ కుటుంబాన్ని అష్ట కష్టాల మీద కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఆ అన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తన తమ్ముళ్లు పూర్తిగా అనాథలుగా మిగిలిపోయిన సంఘటన ఆదివారం రాయచోటి ఎండపల్లి గ్రామం మద్దెలవాండ్లపల్లె హరిజనవాడలో చోటు చేసుకుంది పోలీసుల వివరాల మేరకు కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోనే దేవపట్ల మెట్ట తాజ్ హోటల్ సమీపంలో కారు స్కూటర్ను ఢీకొన్న సంఘటనలో ఆంజనేయులు (22) మృతి చెందాడు రాయచోటి ఎండపల్లి గ్రామం మద్దెలవాండ్లపల్లె హరిజనవాడకు చెందిన ఆంజనేయులు రాయచోటిలో ఉన్న బోస్ కొరియర్‌లో డెలవరి బాయిగాపని చేస్తూ ఆదివారం దేవపట్ల వద్ద కొరియర్ సర్వీస్ డెలివరీ చేసి తిరిగి రాయచోటికి వస్తుండగా పీలేరువైపు నుంచి వస్తున్నకారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి గాయపడ్డ ఆంజనేయులు 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లడంతో మార్గమధ్యలో ఆంజనేయులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి తప్పు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా గొల్లపల్లి గురుదేవర

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామం గొల్లపల్లిలో ఆదివారం చెల్లు వంశీయులు గంగమ్మ పూజారులు ఘనంగా గురుదేవరను నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లు వంశీయులు మాట్లాడుతూ ఆనవాయితీగా గురుదేవరలను నిర్వహించడం వస్తోందని గత 40 సంవత్సరాల నుంచి ఈ గురు దేవరను గ్రామంలో చేయకుండా ఉండడం మంచిది కాదని తన సంస్థల తరువాత ఈ సారి నిర్వహించడం జరుగుతోందన్నారు. వేకువ జాము నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు, మేళ తాళాల మధ్య మొక్కులు చెల్లించు కున్నారు. గ్రామంలో వారి బంధు మిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలి : జెవివి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త




ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ రెడ్డి అన్నారు. ఈరోజు పట్టణంలోని నందిని క్లాత్ మార్కెట్ లోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక పట్టణ మహాసభ ను నిర్వహించారు. కార్యక్రమానికి మురళీగుప్త అధ్యక్ష వహించారు.. ఈ సందర్భంగా పట్టణ ట్రెజరర్ ఆర్థిక నివేదిక చదివి వినిపించారు. పట్టణ కార్యదర్శి సునీత కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమంలో గోపీనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్య దర్శి తవ్వా సురేష్ రెడ్డి ప్రసంగిస్తూ గత కమిటీ పనితీరును అభినందించారు. జన విజ్ఞాన వేదిక తరపున చెకుముకి కార్యక్రమం ఎంతో ప్రాచుర్యం పొందిందని, ఈ కార్యక్రమం ప్రొద్దుటూరులో రాష్ట్రానికే తలమానికంగా నిలిపామన్నారు. సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ విద్యార్థులను అభివృద్ధి పరిచే ప్రయత్నం చేశామన్నారు. కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు పోలంకి శ్రీరాములు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రకాశ్, అంకమ్మ, ఈశ్వరయ్య, శ్వేత, శర్వాణి, కళ్యాణ్, దస్తగిరి, హేమంత్, మీనా పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించడం పుణ్యకార్యం

కడప ఏడురోడ్లు, మార్చి 5, ప్రభాతవార్త:



నగరంలోని ఏడురోడ్ల కూడలి దగ్గర ఉన్న జనతా మెడికల్ స్టోర్ ఎదురుగా జమాతే ఇస్లామీ హింద్ కడప శాఖ వారి ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చే సిన జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.నరసిం హ మూర్తి, సిటీ సెక్రటరీ పి.ఖాజా మస్తాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా వేసవి కాలం ప్రజలకు ఉపయోగపడే చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. చలివేంద్రంలో మినరల్ వాటర్‌తో కూడిన చల్లని కూలర్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయ మన్నారు. జమాతే ఇస్లామీ హింద్ చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు ఎస్.రియాజ్ బాషా, సభ్యులు వి.ఎస్. రహమతుల్లా, ఎస్. ఖాదర్‌వలీ, ఎస్.అక్రం హుసేన్, ఎస్.జాకీర్, ఎస్.షాకీర్ హుసేన్ పాల్గొన్నారు.

## రేపు షబ్ ఏ బరాత్ (బడిరాత్)

కడప ఏడురోడ్లు, మార్చి 5, ప్రభాతవార్త:



పాపాల సంహారిణి, బడె రాత్రి పవిత్ర రాత్రి షబ్ ఏ బరాత్ అని ప్రభుత్వ ఖాజీ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారీ అన్నారు. ఈ పవిత్ర రాత్రి ఇస్లాం క్యాలెండర్‌లోని 8వ నెల అయిన షాబాన్ 15వ తేదీన వస్తుందన్నారు. ఆంగ్ల సంవత్సరం ప్రకారం భారత దేశంలో మార్చి 7వ తేదీ మంగళవారం రాత్రి షబ్ ఏ బరాత్ జరుపుకుంటారన్నారు. ఈ రాత్రి సర్వ మానవుల కర్మలను లెక్కించి ఎవరికి ఏది ఇవ్వాలో, ఏది తీసుకోవాలో నిర్ణయించే రాత్రి అన్నారు. షబ్ అంటే రాత్రి బరాత్ అంటే సమూహం (బృందం) అని అర్థం. ఈ పవిత్ర నెలలో నఫీల్ ఉపవాసాలు ఉండడం ఉత్తమం. ముస్లిం సోదరులు ఈ రాత్రి పరిశుభ్రంగా తయారై మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ పూర్వీకుల సమాధులను దర్శిస్తారు. ఇటువంటి పవిత్ర రాత్రి తమ తప్పులు తెలుసుకొని ఇక తిరిగి తప్పులు చేయమని దైవంతో మొరపెట్టుకుంటే క్షమాపణ లభిస్తుందన్నారు.

## జయమణి సేవలు మరువలేము

### - ఏపీ షాప్ డైరెక్టర్ మైఖేల్ డేనియల్ ప్రదీప్

కడప ఏడురోడ్లు, మార్చి 5, ప్రభాతవార్త:



వ్యాయామ ఉపాధ్యాయురాలుగా జయమణి తన సారథ్యంలో ఎంతో మంది వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించి వారిని ప్రోత్సహించారని అలాంటి మంచి మనిషి సేవలను మరువలేమని ఏపీ షాప్ డైరెక్టర్ మైఖేల్ డేనియల్ ప్రదీప్ అన్నారు. ఆదివారం జయమణి 2వ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద ప్రత్యేక జ్ఞాపకార్థ కూటమి జరిగింది. ఈ సందర్భంగా ఏపీ షాప్ డైరెక్టర్ డానియల్ ప్రదీప్, మాజీ స్టేషన్ మాస్టర్, ఆరోగ్య దాస్ మాట్లాడుతూ జయమణి ఉపాధ్యాయురాలూ సేవలు అందిస్తూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఉండి తరువాత జియోన్ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్‌గా ఉంటూ ఎంతో మంది వ్యాయామ ఉపాధ్యాయులను తయారు చేసిన ఉత్తమ గౌరవ డాక్టరేట్‌గా ప్రశం సలు అందుకున్నదని కొనియాడారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు కబీర్ అవార్డు గ్రహీత రాజార్నతం ఐజాక్, మైఖేల్, విజయ్‌కుమార్, రమణ, అల్లూరి జోజప్ప, వైసీపీ రాష్ట్ర నాయకులు తుమ్మలకుంట శివశంకర్, ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు రెవ మల్లెం విజయభాస్కర్, బ్రదర్ శ్యాం బాబు, న్యాయవాది రవి, బిషప్ డేనియల్, పాస్టర్లు ఏసయ్య, అబ్రహాం, పద్మాకర్, ఐజాక్,రాజీవ్, ఐజాక్, మేరీ పాల్గొన్నారు.

## బైకు తీసుకెళ్తూ పట్టుబడ్డ ఘరానా దొంగ

జమ్మలమడుగు, మార్చి 5, ప్రభాతవార్త:



రోడ్డు మీద నిలిపి ఉంచిన స్కూటరును పట్టపగలే తీసుకెళ్తున్న ఓ దొంగ గ్రామస్థుల చేతిలో పట్టుబడ్డాడు. అతన్ని వద్దిరాల గ్రామస్థులు తలమంచిపట్నం పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన దొంగ నంద్యాల జిల్లా సంజాముల మండలం రామిరెడ్డి పల్లెకు చెందినట్లు పోలీసులు అతని వెనక ఉన్న దొంగల ముఠా కోసం ఆరా తీస్తున్నారు. మైలవరం మండలం వద్దిరాల గ్రామానికి చెందిన షట్కారి గురు గంగాధర్ స్నేహితులతో కలిసి ఆదివారం ఉదయం సరదాగా చేపలు పట్టడానికి వెళ్లారు. జమ్మలమడుగు-తాడిపత్రి ప్రధాన రహదారిపైన బైకు ను నిలిపి నీటి కాలువ వద్ద చేపలు పడుతూ ఉన్నారు. కొద్దిసేపటి తరువాత చూసుకునే సరికి అక్కడ బైకు కనిపించలేదు. సమీపంలో గొర్రెలు మేపుతున్న ఓబులేసును విచారించగా ఇప్పుడే ఒక అబ్బాయి బైకుపై జమ్మలమడుగు వైపు వేగంగా వెళ్లాడని చెప్పారు. దీంతో వారు మరో రెండు బైకుల్లో వెంబడించారు. గొల్లల ఉప్పలపాడు వద్ద బజాజ్‌బైకును ఆపి వేరెవరికోసమో దొంగ వేచి చూస్తు న్నాడు. కాగా దొంగ వద్ద 20 వరకు నకిలీ తాళాలు ఉన్నట్లు బాధితులు గుర్తిం చారు. దొంగను తలమంచిపట్నం పోలీసులకు అప్పగించారు.

## కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:

మండలంలోని దిన్నెపాడు పంచాయతీలోని దిన్నెమీదపల్లెకు చెందిన మేఘన(19) అనే వివాహిత ఆదివారం సూపర్‌వాస్మాల్ తాగి మృతి చెందినట్లు ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. మృతురాలు మేఘన ఈ మధ్య కాలంలో వివాహమైందని కడుపు నొప్పి ఎక్కువ కావడంతో సూపర్ వాస్మాల్ తాగి తిరుపతిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అవార్డు గ్రహీతకు వర్ధంతి వేడుకలు

మైదుకూరు మార్చి 5, ప్రభాతవార్త



నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, కార్మికుల ఆశాజ్యోతి, రాజీవ్ రత్న అవార్డు గ్రహీత రామ్ మోహన్ రావు 18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు మైదుకూరు ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా మైదుకూరు నేషనల్ మజ్దూర్ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ మాచు నూరు చంద్ర పాల్గొన్నారు. ఈ సమావేశమునకు యూనియన్ నాయకులు వీఎస్ రాయుడు, కేసి కొండయ్య, జి.కులాయప్ప, బియ్యం శేఖర్, పి.ఆనందరావు, పి.శంకర్ రెడ్డి, చాలామంది ఉద్యోగులు రామమోహన్ రావు 18వ వర్ధంతికి హాజరై ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ రామ్ మోహన్ రావు కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహా మేధావి అని ఆయనకు భగవంతుడు ఆత్మ శాంతిని కలుగజేయాలని ప్రార్థించామన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

రాజుపాళెం,మార్చి05,ప్రభాతవార్త.



ప్రముఖ వైద్యులు డాక్టరు.నరశింహ్మారెడ్డి మెడికల్ ఏజెన్సీ నిర్వా హకుడు కర్నాటి హరికుమార్‌లు సొంతఊరు ప్రజలకు ఉచిత వైద్యం అందిం చాలని గ్రామపెద్దలు,మరికొందరు వైద్యుల సహకారంతో ఆదివారం మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగావైద్యశిబిరం విజయవంతమైనది.ఈ శిబిరంలో 350 మంది రోగు లకు వైద్యసేవలు అందించి,ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్లు యం.అక్షిత్ ఆర్థోపెడిక్,పవన్‌కుమార్ షుగర్, థైరాయిడ్,హార్మోన్ వ్యాధుల నిపునులు, యస్.అభిలాష్ కంటి వైద్యులు, లక్ష్మీధరణీ ధర్‌రెడ్డి జనరల్, పుత్తా యోగా నందరెడ్డి డెంటల్ వైద్యులు వైద్యసేవలను అందించారు. శ్రీశ్రీవీర వెంకటేశ్వర మెడికల్ ఏజెన్సీ వారు మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు సూర్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి, కేతు లక్ష్మీనరసయ్య,కాటిగారి జమాల్‌రెడ్డి పాల్గోన్నారు. సొంత గ్రామం కోసం తనవంతు అంటూ సేసిన వైద్యసేవలను ప్రజలు అభినందించారు.

## కబడ్డీ పోటీలలో పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం

ప్రొద్దుటూరు మార్చి 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి పుట్టినరోజు వేడుకలలో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజ యం సాధించగా రన్నర్‌గా శ్రీవిద్య కాలేజీ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక వైఎమ్ఆర్ కాలనీలోని స్కాలర్స్ పాఠశాల నందు ఉదయం 8 గంటలకు యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని మొత్తం 20 కబడ్డీ జట్టు పోటీలలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా కబడ్డీ పోటీలలో విజయం సాధించిన పాలిటెక్నిక్ కళాశాల జట్టుకు గోల్డ్ మెడల్ ట్రోఫీని ఆయన అందించారు రన్నర్స్‌గా నిలిచిన శ్రీవిద్య జూనియర్ కాలేజ్ జట్టుకు సిల్వర్ మెడల్ బహూకరించారు పోటీలలో నిలిచి విజయం సాధించిన జట్టుకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

## ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు ఇవ్వాలి

### రాష్ట్ర ఎన్‌జీవో ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఎన్జీఓ హోమ్ నందు రెనోవేషన్ చేసిన ఆఫీస్ రూమ్ ను రాష్ట్ర అధ్యక్ష లు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి ముందు కృష్ణాలయం నుండి పుట్టపర్తి సర్కిల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. తదుపరి సమావేశం లో బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగుల కు రావలసిన పెండింగ్ బకాయిలు ఇవ్వక పోతే ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. విశ్రాంత ఉద్యోగులకు కూడ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సచివాలయం ఉద్యోగులకు బదిలీలు, ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ 143 జీఓ మీద మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 12 నుంచి 14 మార్చిన ఘనత మా ఏపి ఎన్జీవో సంఘందే అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్‌ని, కేవి శివారెడ్డిని, ఇతర రాష్ట్ర నాయ కులు ప్రసాద్ యాదవ్, దస్తగిరి రెడ్డి, రంగారావు, రంజిత్ కుమార్ నాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి శ్రీనివాసులు రవికుమార్‌ను తాలూకా అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానంచారు. పెద్ద ఎత్తున ఉద్యోగులు, అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, ప్రొద్దుటూరు తాలూకా కార్య వర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కేజే రఘురామిరెడ్డి, రామ సుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## రామమోహన్‌రావు 18వ వర్ధంతి

కడప వైద్యవిభాగం, మార్చి 5, ప్రభాతవార్త:



నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవ స్థాపకులు, కార్మిక ఆశాజ్యోతి, కీ.శే. పి.రామమోహన్‌రావు 18వ వర్ధంతి సందర్భంగా కడప బస్టాండు ఎదుట ఆదివారం ఉదయం 9 గంటలకు కడప రీజనల్ డిపో కమిటీల సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇందిరానగర్‌లోని పద్మావతీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావ సరాలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ రీజనల్ ప్రెసిడెంట్ నాగముని, రీజనల్ నాయకులు కొత్త కె.కోటదాస్, రహమతుల్లా, డిపో నాయ కులు శ్రీను, జయరామ్, నిజాముద్దీన్, ప్రభాకర్, వరదారెడ్డి, చంద్ర, లక్ష్మిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## మదనపల్లెకు మధ్యప్రదేశ్ టమోటాలు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



మదనపల్లె నుంచి టమోటాలు నిత్యం ఇతర రా ష్ట్రాలకు ఎగుమతి అయితాయి. అలాంటిది గత వారం రోజులుగా మదనపల్లె కు ఇతర రాష్ట్రాల నుంచి టమోటాలు దిగుమతి అవుతున్నాయి. మదనపల్లె మార్కెట్‌యార్డుకు మధ్యప్రదేశ్, చత్తీష్‌గడ్ రాష్ట్రాల నుంచి టమోటాలు వస్తున్నా యి. ఇక్కడ టమోట సాగు తక్కువగా ఉండడంతో భయట ప్రాంతాల నుంచి మార్కెట్‌కు దిగుమతి అవుతున్నాయి. ఆదివారం మార్కెట్‌యార్డులో మొదటి రకం కిలో రూ.22లు ధర పలికింది. సాధారణంగా మదనపల్లె మార్కెట్‌యార్డు నుంచి టెమాటాలు మహారాష్ట్ర, ఒడిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్నాటకా రా ష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. అలాంటిది మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో టమోటాసాగు తక్కువగా ఉండడం వల్ల భయట ప్రాంతాల నుంచి టమోటాలను దిగుమతి చేసుకొంటున్నారు. ఇంకా నెల రోజులు పాటు భయట ప్రాంతాల టమో టాలు మార్కెట్‌కు వస్తాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. 166మెట్రిక్‌ట న్నులు టమోటాలు మార్కెట్‌కు రాగా బయట ప్రాంతాల నుంచి 100మెట్రిక్ ట న్నుల వరకు వచ్చాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇక్కడ దిగుబడి తక్కువు గా ఉండడం వల్లే టమోటాకు ధరలు వచ్చాయంటూ చెబుతున్నారు.

## మల్లయ్యకొండకు ప్రతి సోమవారం ఆర్టీసి సర్వీసులు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :

తంబళ్ళపల్లె సమీపంలోని మల్లయ్యకొండకు ప్రతి సోమవారం రెండు స్పెషల్ ఆర్టీసి బస్సులు నడపనున్నట్లు వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సోమవారం ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బస్సు సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. సాధారణ చార్జీల ప్రకారమే మల్లయ్యకొండకు బస్సు సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

### 500మందిపై బైండవర్ కేసులు : డిఎస్‌పి కేశప్ప

మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :



ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లత మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపటినట్లు పేర్కొన్నారు. పోలీస్‌సబ్‌డివిజన్ పరిధిలో 10 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక జడ్పిహైస్కూల్, బిటి కళాశాల, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్ళపల్లె, పెద్దమండ్యం, కురబలకోట, బి.కొత్తకోట, మొల కలచెరువు, పిటిఎం మండలాల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. 10కేంద్రాల్లో 51పోలింగ్ బూతులు ఉన్నట్లు పేర్కొన్నారు. దీనికోసం పాత నేరస్తులను అప్పటి కే 500మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డివిజన్‌లో 11 సమస్యాత్మక పోలింగ్ బూతులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఓటర్లు ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాలు చేరుకొని తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని డిఎస్‌పి సూచించారు.

## ఆకతాయిల పనులతో మామిడితోటకు నిప్పు

రామసముద్రం, మార్చి 5 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో ఓ మామిడితోపుకు పక్కనే ఉన్న కంపచెట్లుకు నిప్పుపెట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. మండలంలోని మినికి గ్రామంలో ఆదివారం ఉదయం 11గంటలకు ఎంఎస్. సర్దార్ తండ్రి బాబాసాహెబ్ పేరుగల మామిడితోపులో అగ్నిప్రమాదం జరిగింది. దీంతోపుంగనూరుకు చెందిన అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి వెంటనే మంటలను ఆర్పారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం, దూమపానం సేవించి అక్కడే అగ్గిపుల్లను ఆర్పకుండా వెళ్ళడంతో ఈ ఘటన జరిగి ఉండవచ్చునని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్రమణ్యం, రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమ్మో... టిఫినా..!

### రెట్టింపు ధరలతో ఇడ్లీ,దోసెలు

రామసముద్రం, మార్చి 4 ప్రభాతవార్త :



రామసముద్రం బస్టాండులో టిఫిన్ రేట్లు అధికంగా పెరిగాయి. టిఫిన్‌సెంటర్, హోటళ్లలో కుటుంబమంతా వెళ్ళి సరదాగా తిందామంటే అమ్మో...టిఫినా అంటున్నారు. ప్లేటు ఇడ్లీ రూ.25నుంచి 30, సాంబారు ఇడ్లీ రూ.25నుంచి30, సాదా దోసె రూ.25, ప్లేట్ వడ రూ.25నుంచి 35, మసాల, ఉల్లి అమ్లెట్, ఉప్మాదోసెలు రూ.40నుంచి 45, పులొంటలు రూ.5, ఇలా హోటళ్ళు టిఫెన్ సెంటర్లకు వెళ్ళి ఇడ్లీ, దొసె, వడ ఏది తిందామన్నా ఇప్పుడు రెండోసారి ఆలోచించాల్సి వస్తోంది. గతంలో ఉన్న ధరల కంటే ప్రస్తుతం దాదాపు రెట్టింపు అయ్యాయి. కుటుంబంతో కలిసి టిఫెన్ చేసే పరిస్థితి నేడు కనిపించడం లేదు. దీనికి కారణం నిత్యవసర సరుకులు కూరగాయాలు, నూనె, ధరలు బాగా పెరిగిపోయాయి. గతంలో టిఫెన్ సెంటర్‌కు వెళ్ళి రూ.వంద ఇస్తే నలుగురికి సరిపడా టిఫిన్ వచ్చేది. ఆనీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అన్ని ధరలతో పాటు టిఫిన్ రేట్లు పెరిగిపోయాయి. రోడ్డు పక్క ఉండే టిఫిన్ సెంటర్ల నుంచి మొదలుకొని హోటళ్ళ వరకు వివిధ రకాల టిఫిన్ల ధరలను పెంచేశారు. ఇడ్లీ, వడ, దోశ ధరలు గతం కంటే 35శాతం వరకు పెరిగాయి. మూడేళ్ళ క్రితం ప్లేట్ ఇడ్లీ రూ.12నుంచి 15ల మధ్య ఉండగా, ఇప్పుడు దాదాపు రెట్టింపు ధరల పెట్టాల్సి వస్తోంది. కొన్ని టిఫిన్ సెంటర్లలో ధరలు అంతగా పెంచకపోయినా పరిమాణం మాత్రం బాగా తగ్గించారు. చిన్న టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లపై ప్లేట్‌కు నాలుగు ఇడ్లీలు ఇస్తుండగా, పెద్ద టిపిన్ సెంటర్లలో రెండు ఇడ్లీలు మాత్రమే ఇస్తున్నారు. ఈ టిఫిన్లు ధరలు మరింత పెరిగాయి. ప్రస్తుతం ఈధర కొన్ని టిపిన్‌సెంటర్లలో రూ.25నుంచి 35వరకు ఉంటున్నాయి. స్పెషల్ సాంబారు ఇడ్లీ కావాలంటే తప్పనిసరిగా రెండు ఇడ్లీలకు రూ.30లు పెట్టాల్సిందే. ఇక రెండు చపాతీలు గతంలో రూ.20, ప్రస్తుతం రూ.40, కర్రీ సపరేటు, పరోటా రెండు రూ.50 ఇలా వాటి రేట్లు పెరిగిపోయాయి. టిపిన్ సెంటర్లలో మాస్టర్లు ఇతర సిబ్బంది జీతాలు కూడా పెరిగాయి. గతంలో మాస్టర్ 8నుంచి 9గంటల పాటు పనిచేస్తే రూ.300నుంచి 500లు చెల్లించేవారు. ప్రస్తుతం రూ.600నుంచి 800ల వరకు ఇవ్వాల్సి వస్తోందని తెలిపారు.

## 7న నరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 7న మంగళవారం కదిరిపౌర్ణమి వేడుకలు వేడుకగా జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా నరసింహస్వామి ఆలయం నందు శ్రీవారికి ఉదయం 5గంటలకు పంచామృతాభిషేకం జరుగునన్నారు. స్వామివారిని ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఆయన కోరారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :

ఓ వ్యక్తి గుళిక మందుతిని ఆత్మహత్యకు యత్నించాడు. తంబళ్ళపల్లె మండలం రెడ్డికోటకు చెందిన ఆంజనేయులు(27) కూలిపనులు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం కుటుంబ సమస్యలపై భార్య జ్యోతితో గొడవపడ్డాడు. దీంతో మనస్థాపంకు గురై గుళికల మందు తిని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు బాధితున్ని 108లో మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## 11మంది జూదరులు అరెస్టు

మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :

పేకాడ ఆడుతున్న 11మందిని అరెస్టు చేసి వారినుంచి రూ.26,740లను నగదు స్వాధీనం చేసుకొన్నట్లు తాలూకా ఎస్ఐ చంద్రశేఖర్ చెప్పారు. మదనపల్లె మండలం కోళ్ళబైలు పంచాయితీ వాటర్‌పాల్స్ సమీపంలో ఆదివారం నిర్వహించిన పేకాట శిబిరంపై పోలీసులు దాడులు చేసి అందులో పట్టుబడిన 11మందిని అరెస్టు చేశారు. వారినుంచి నగదు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్చకులు లోకనాథ్‌దీక్షిత్ అవకతవకలకు పాల్పడలేదు

### ఎండోమెంటు ఈఓ రమణ వెల్లడి

రామసముద్రం, మార్చి 5 ప్రభాతవార్త :



మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయితీ బలసముద్రం గ్రామంలో వెలసిన శ్రీ వాలీశ్వరస్వామి గుడిలో అర్చకులుగా ఉంటున్న లోకనాథ్‌దీకిత్‌పై ఆరోపణలు నిజం కాదని ఎండోమెంట్ ఈఓ రమణ, విశ్వనాథ్‌లు తెలిపారు. వీరు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోకనాథ్‌దీక్షిత్‌లకు అర్చకుల వృత్తి వంశపారపరంగా స్వామి సేవలో తరిస్తూ అర్చకులుగా పనిచేస్తున్నారని గిట్టనివారు ఎవరో ఆలయ భూముల్లో అవకతవకలు జరిగాయని బురద చల్లడం సమంజసంగా లేదన్నారు. భూముల ఆదాయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదన్నారు. దీక్షిత్‌లు వంశపార్యపరంగా ఇక్కడే పనిచేస్తూ జీవిస్తున్నారని ఇతనికి భూములు పబ్లిక్‌గా వేలంవేసి గుడి ఆదాయం పెంచి జీతాలు వచ్చేవిధంగా చేస్తామన్నారు. అంతేకాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, జడ్పిటిసి సిహెచ్.రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సహకారంతో రూ.7.50కోట్లు తో రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు ఇన్స్‌పెక్టర్ కార్యదర్శి అంకన్న, గ్రామస్థులు, సర్పంచ్‌లు ఉదయ్‌శంకరర్రెడ్డి, విశ్వ నాథ్‌రెడ్డి, గంగప్ప, భాస్కర్, అశోక్, అదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొని ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :

కారు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. బి.కొత్తకోట మండలం గోళ్ళపల్లె పంచాయితీ కనికలతోపుకు చెందిన ఖాదర్‌వల్లీ(55) ఆదివారం ద్విచక్రవాహనంలో కురబలకోటలో ఉన్న కుమార్తె పర్వీన్(30) ఇంటికొచ్చాడు. ఈ నేపథ్యంలో తండ్రి కుమార్తెలతో పాటు పర్వీన్ యుమార్తె ఆయేషా (10)లు సొంత పనులపై ద్విచక్రవాహనంలో మదనపల్లెకు బయలుదేరాడు. దారిలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొంది. ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు.

## యువగళం పాదయాత్రకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు

కలికిరి, మార్చి 5 ప్రభాతవార్త:



పీలేరులో ఆదివారం జరిగిన యువగళం పాదయాత్రకు కలికిరి మండలం నుంచి భారీసంఖ్యలో టిడిపి శ్రేణులు తమ అనుచరులతో వెళ్ళి యువనేత నారా లోకేష్‌కు పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ తన అనుచరులతో సుమారు వెయ్యిమందితో కలికిరి నుంచి పీలేరుకు బైక్‌ర్యాలీతో వెళ్ళి యువనేత నారాలోకేష్‌తో కలసి సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హనీప్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారికిషోర్‌రెడ్డి గెలుపేద్యేయంగా పనిచేస్తానన్నారు. కలికిరి మండలం నుంచి టిడిపి సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, పులి సత్యనారాయణరెడ్డి, రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, రాజంపేట పార్లమెంటు టిడిపి కురబసం ఘం కన్వనర్ బి.జనార్ధన్‌గౌడు, టిడిపి నాయకులు రవి, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, నాయకులు కంభం వెంకటరమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గుండ్లూరు మాజీ సర్పంచ్ ఆర్.భాస్కర్‌రెడ్డి పలువురు యువగళం పాదయాత్రకు వెళ్ళి యువనేత వెంట నడవడం జరిగింది.

## కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రవాసి మృతి

పెద్దతిప్పసముద్రం, మార్చి 5ప్రభాతవార్త:

మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ చెట్ల వాండ్ల పల్లి గ్రామానికి చెందిన మర్రి మేకల ఆదినారాయణ ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదాయానికి గురై మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు .ఆలస్యంగా తెలిసిన సమాచారం మేరకు వివరాలిలాఉన్నాయి .చెట్లవాండ్ల పల్లెకు చెందిన ఆదినారాయణ 62 కర్ణాటకరాష్ట్రం పాతపాళ్యం మండలంలోని తనకుమార్తెను మాట్లాడి మనువల్లను స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా కర్ణాటక రాష్ట్రం సోమనాథపురం కు చెందిన నవాజ్ 25 ద్విచక్ర వాహనంలో వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయాలవడంతో గ్రామస్తులు గమనించి 108 సిబ్బందికి సమాచారం అందించారు .బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే క్షత గాత్రులు ఇద్దరు మృతి చెందినట్లు .పాతపాళ్యం పోలీసులు తెలిపారన్నారు. .పోస్టు మార్టం అనంతరం మృతదేహాలను గ్రామాలకు తరలించి దహనసంస్కారాలు నిర్వహించారు .గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేడు చేపల చెరువుల వేలంపాటలు

నిమ్మనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త:

మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామ సచివాలయంలో సోమవారం ఎంపిడిఓ లీలామాధవి ఆధ్వర్యంలో చెరువుల వేలంపాటలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ రెడ్డెమ్మ తెలిపారు. అదే విధంగా తవళం పంచాయితీలో సాయంత్రం వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వానికి- కార్మికులకు వారధిగా ఉంటా

### వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షులు చిన్నయల్లప్ప

పీలేరు, మార్చి 5 ప్రభాతవార్తః

జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కార్మికులకు ప్రభుత్వానికి వారధిగా ఉందని కొత్తగా వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన చిన్నయల్లప్ప ఆదివారం పట్టణంలోని ఎంఎం ఫంక్షన హాల్ నందు ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో దేశంలోనే అగ్రభాగాన ఉందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా గ్రామ పంచాయతీ, ఆటో కార్మికుల సమస్యపై మన శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, సహకారంతో పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి నాయకత్వంలో సంబంధించిన శాఖల మంత్రి వర్యులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి ఇటు చింతల కుటుంబానికి రుణపడి ఉంటానని నాపై ఉంచిన ఈ అధ్యక్ష పీఠానికి న్యాయం చేసేలా నడుచుకుంటానని కార్మిక సంక్షేమానికి ముందుండి నడిపించుతానని సభ సాక్షిగా తెలిపారు. వైఎస్సార్‌టీయూసీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## ఈనెల 11వ తేదీ సత్తెమ్మ తల్లి ఆలయ పున: ప్రారంభం

వాల్మీకిపురం, మార్చి 5 ప్రభాతవార్తః



మండలంలోని గండబోయినపల్లె కోటలో వెలసిన శ్రీసత్తెమ్మ తల్లి ఆలయం శిథిలావస్థకు చేరడంతో గత ఏడాదికాలం నుంచి కోట ఆవరణలో నూతనంగా సత్యమ్మతల్లి ఆలయంతో పాటు కోట పునర్దురణ పనులు చేపట్టారు. ఈపనులను ఆదివారం పీలేరు నియోజకవర్గ సీనియర్ వైకాపా నాయకులు రాష్ట్ర ఖనిజాభివద్ధి శాఖ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, గ్రామ నాయకులతోకలిసి కోటలో జరుగుతున్న అబి వృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తైనందున ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నూతన ఆలయ ప్రారంభం, సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని తెలిపారు. ప్రతిష్టా మహోత్సవంలోభాగంగా ఈనెల 11వ తేదీ పుష్పపల్లకి పై సత్తెమ్మ తల్లి మూల విగ్రహం మంగళవాయిద్యాలు నడుమ గ్రామంలో ఊరేగింపు, 12వ తేదీ విగ్రహ ప్రతిష్టకు సన్నాహక కార్యక్రమాలు, కలశ స్థాపన తదితర కార్యక్రమాలు 13వ తేదీ సోమవారం ఉదయం 6.30గంటలకు సత్తెమ్మ తల్లి మూల విగ్రహం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం జరుగనుంది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పం చి గుర్రప్ప, వైకాపా నాయకులు శ్రీనివాసులు, చక్రపాణి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికా ర్జునరెడ్డి, సంజీవరెడ్డి, గంగిరెడ్డి, సత్యపండు, తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర

వాల్మీకిపురం, మార్చి5 ప్రభాతవార్తః



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర ఆదివారం సాయంత్రం పీలేరుకు చేరుకుంది. పీలేరు నియోజకవర్గంలోకి చేరుకునే సమయంలో లోకేష్‌కు స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు వాల్మీకిపురం మండలం నుంచి తరలి వెళ్లారు. నియోజకవర్గంలో నాలుగురోజులు పాటు లోకేష్ పాదయాత్ర జరగనుంది. పీలేరు, కలికిరి, చింత పర్తి, వాల్మీకిపురం, ప్రాంతాల నుంచి పాదయాత్ర మదనపల్లె వైపు సాగనుంది. ఈక్రమంలో ఆదివారం లోకేష్‌కు నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సందర్భం లో పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిగా తెదేపా నాయకులు, కార్యకర్తలు వాహ నాలు తరలి వెళ్లారు. ఈసందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ని గండబోయినపల్లెలో రైతులతో లోకేషనాయుడు ముఖాముఖి కార్యక్రమం ఏరా ్పటుచేసి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు. ఈనెల మహిళా దినోత్సవంను పురస్కరించుకుని చింతపర్తిలో మహిళా సదస్సును ఏర్పాటుచేసి మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్ర మంలో సర్పంచి మహిత, నాయకులు మల్లికార్జునరెడ్డి , శేషరెడ్డి,ద్వారకనాథరెడ్డి, గాంధీపేట రమణ, చంద్రమౌళి, రాజేంద్రాచారి, పీవీ, కేకే పాల్గొన్నారు.

## ఎపికి సిఎం జగనే.. బ్రాండ్ అంబాసిడర్..!!

### వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ

చిట్వేలి, మార్చి 5 ప్రభాతవార్త



ఎపికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ అన్నారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వేలాదిమంది పారిశ్రామికవేత్తలు తరలిరావడం జగన్‌మోహన్‌రెడ్డి పట్ల ఆయన ప్రభుత్వం మీద ఉన్న నమ్మకానికి నిదర్శమని తెలిపారు. సుమారు 13 లక్షల కోట్లకు సంబంధించి 352 ఒప్పందాలను కుదుర్చుకోవడం గొప్ప విషయమని అన్నారు. వీటివల్ల సుమారు 6 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాది లభించనుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పెట్టుబడులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిష్మాతో వచ్చాయని త్వరలో రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందన్నారు. 'విజనరీ లీడర్ షిప్'తో అన్ని రంగాల్లో ఎపి దూసుకెళుతుం దని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని కొనియాడారు. పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌కు తమ తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని దీంతో ఎపి రాష్ట్రం సంక్షేమంతో పాటు పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిజేశారు. ఇప్పటికే లక్షలాది ఉద్యోగాలు కల్పించిన సిఎం జగన్ ఇక యువతకు మరింత అండగా నిలవనున్నారన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఆర్థికసాయం

### జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర

చిట్వేలి, మార్చి 5 ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారిని ఆదు కోవడంలో ముందుకు పోతున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదర్శాలను తీసుకొని అనారో గ్యంతో ఉండే యువకుడికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా తిమ్మయ్యగారిపల్లెలో అనారోగ్యంతో ఉన్న అరిసె వేణుగోపాల్ అనే యువకుడికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు సాయం చేసిన 35 వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ జనసేనపార్టీలో తిమ్మాయపాలెంలో జనసైనికులు నిర్వహించిన కార్యక్రమాలు ఎక్కడా నిర్వహించలేదన్నారు. అందుకే ఆ గ్రామాన్ని తిమ్మాయపాలెం కాకుండా 'జనసేన తిమ్మాయాపాలెం' అని పిలవాలన్నారు. ఈ సందర్భంగా గల్ఫ్‌దేశమైన కువైట్ నుంచి అరిసె వేణుగోపాల్ ఆరోగ్యం కోసం ఆర్థికసాయం చేయడానికి కృషి చేసిన తిమ్మాయపాలెం వాసులైన పురం సురేష్, మోడం చిరంజీవి, సాంబయ్యగారి నరసింహులు, గుంటిపల్లి గురేష్, శివకుమార్, సుంకర నవీన్, మోపూరు ప్రకాష్, ముత్యాల మహేష్, సింగర నరేష్, సింగర శశికరణ్, మోడెం మోహన్, పురం అంజి, సుంకర మహేష్‌లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు జోగినేని మణి, మాదాసు నరసింహ, ముత్యాల కిషోర్, నగిరిపాటి మహేష్, మాదాసు శివ, అంకిశెట్టి శివ, తుపాకుల పెంచలయ్య, పగడాల శివ, సింగర నరసరామయ్య పురం రమణయ్య, పురం గిరి, పురం గోపాల్, పురం సుబ్బయ్య, ముత్యాల మహేష్, పగడాల శివ, ఆనందలతేజ, ఉమ్మడిశెట్టి హర్ష, సువ్వారపు హరిప్రసాద్, నల్లంశెట్టి యానాదయ్య, పసల శివ, సాయం శ్రీధర్, కడుమూరి సుబ్రమణ్యం, రెడ్డి మణి, రాజ్‌కుమార్, బొమ్మనబోయిన మణి ఎమిక, ఉత్తరాది శివ, పగడాల మణి, శ్రీకరపు ప్రకాష్, సవరం సాయి, పిడుగు సురేష్, సింగరవిశ్వనాధ్, హరీష్, నల్లంశెట్టి కిషోర్, సాంబయ్యగారి సుబ్బనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 3వ రోజు శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

కమలాపురం, మార్చి 5, ప్రభాతవార్త:



చతు:స్తానార్చన అయుతనారాయణ, అష్టాక్షరీ హోమం, నృషింమ మూల మంత్ర జపం, నృషింమ గాయత్రీ, నర్సృషింహ మంత్ర రాజపదస్తోత్ర హోమం, పూర్ణాహుతి తదితర హోమాలను వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొన్నారు. పూజల అనంతరం రాత్రి 9 గంటలకు రంగస్థల పద్యముల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.4 వేలు, 2వ బహుమతి రూ.3వేలు, 3వ బహుమతి రూ.2వేలు, 4వ బహుమతి రూ.వెయ్యి అందజేశారు. ఈ పోటీలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం- ఒకరు అరెస్టు

పీలేరు, మార్చి5 ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు మండలం తలపుల పంచాయతీ వడ్డేపల్లె గ్రామంలో దాడులు చేయగా అదేగ్రామానికి చెందిన రాజశేఖర్ అను అతను 10 లీటర్లు నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి కేసు నమోదుచేసి రిమాండుకు తరలించడమైంది. ఈదాడిలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది పీసీలు సుధాకర్, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## ఘనంగా రామమోహన్ గారి 18వ వర్ధంతి

పీలేరు, మార్చి 5 ప్రభాతవార్తః



స్వర్గీయ రామమోహన్‌గారి 18వ వర్ధంతిని స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం ఆయన యూనియన్‌కు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం డిపో ఛైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ సీవీ.రమణ డిపో సెక్రటరీ పీఎస్ఎం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీరియర్ నాయకులు సుబ్బరామయ్య, హరినాథ్, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించమంటే షోకాజ్ నోటీసులా?

వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త :



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించమని ఇటీవల జరిగిన పనిసర్దుబాటు అవకతవకలను ప్రశ్నించినందుకు కడప జిల్లా డీఈవో ఉపాధ్యాయ సంఘ నాయకులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం వేంపల్లె మండల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రిగిన పని సర్దుబాటులో కడప జిల్లా డీఈవో తీవ్ర అక్రమాలకు పాల్పడి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తన ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయులను పని సర్దుబాటు చేశారని, దీనివల్ల సీనియర్ ఉపాధ్యాయులు ఎంతో నష్టపోయి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చిందని, దానిని సవరించాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన సంఘాలు ప్రాతినిథ్యం చేసినప్పటికీ స్పందించకపోగా నా ఇష్టం వచ్చినట్లు బదిలీలు నిర్వహిస్తానని, అడగడానికి మీరెవరంటూ డీఈవో కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోండి.. ధర్నా చేసుకోండి అంటూ దుర్భాషలాడటం మంచిది కాదని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన సంఘాలు ప్రాతినిథ్యం చేసిన అంశాలకు సమాధానాలు ఇవ్వవలసిన బాధ్యత డీఈవోకు ఉందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మరిచి సంఘ నాయకులకు అసత్య తీవ్ర ఆరోపణలతో కూడిన షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో డీఈవో అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రెటరీ పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, జిల్లా కలెక్టరు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలరు క్రిష్ణారెడ్డి, మండల నాయకులు వన్నూరు బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఆదికారులు ఎన్నికల కోడ్‌ను ఆమలు చేయాలి

### కొమరా వెంకటసరసయ్య

ఒంటిమిట్ట మార్చి 5 ప్రబాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను ఆదికారులు ఆమలు చేయాలని రాష్ట్ర కల్లుగీత కార్మికులు కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూపట్టుభద్రుల, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాలంటీర్లు యదేచ్చగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంగిస్తున్నరని తెలిపారు. ఆదికారులు మాత్రం చోద్యం చూస్తున్నరన్నరు. టుకు 2వేలు రూపాయలు వాలంటీర్లు పంచుతున్నారని తెలిపారు. ఫోన్‌పే ద్వారా డబ్బులను వేస్తున్నారన్నరు. వాలంటీర్లు ఇంత చేస్తున్న ఆదికారులుకానీ నాయకులు కానీవారి కి ఆడ్డుకట్ట వేయలేకున్నారన్నారు.ఆదికార యంత్రాంగానికి చిత్తశుద్ది వుంటే వాలంటీర్లకు డబ్బులుఎక్కడి నుంచి వస్తుందోతెలియాలంటే వారి ఫోన్‌లను స్వాదీనం చేసుకోని పరిశీలించాలన్నరు.లేదంటే గ్రామాలలో విచారించడి, కర పత్రాలను ఎవరు పంఫిణి చేశారు. డబ్బులు ఎవరు పంఫిణి చేశారో తెలుస్తుందన్నారు. ఆదికారుల కు చిత్త శుద్ద వుంటేఎన్నికల కోడ్‌ను నిక్కచ్చిగా ఆమలు చేయాలన్నారు. ఆదికారులు నాయకులు వాలంటీర్లకు వత్తాసు పలుకడంతోడబ్బులను పంఫిణి చేస్తున్నరు. నిబందనలకు వ్యతిరేఖంగా పని చేస్తున్న వాలంటీర్లను ఆదికారులు సస్పెండ్ చేయాలన్నారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు హరినాద్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, చాన్‌బాషా,శ్రీనివాసులు,షాహూషేన్ తదితరులు పాల్గోన్నారు.

## నిమ్మనపల్లె మండలంలో నాకాబందీ

నిమ్మనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని అటవీప్రాంతంలో గల నాగులయ్యగారిపల్లెలో ఆదివారం సిఐ శివాంజనేయులు ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించి గ్రామంలో నాటుసారా తయారీ,అమ్మకాల వల్ల జరిగే అనర్థాలాను గ్రామీణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిమ్మనపల్లె ఎస్ఐ పాతిమాబీ, రామసముద్రం ఎస్ఐ రవీంద్ర బాబు, ముదివేడు ఎస్ఐ సుకుమార్‌లతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# లంకమల్లలో వ్యర్థాలు తొలగింపు

బద్వేలు, మార్చి 05 ప్రభాతవార్త :



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లంకమల్ల అభయారణ్యంలో దేవాలయ పరిధిలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎస్బివిఆర్ కళాశాల విద్యార్థులు ముందుకొచ్చారు. ఆర్డీవో ఆకుల వెంకట రమణ ఆధ్వర్యంలో ఎస్బివిఆర్ కళాశాల విద్యార్థులు, వివిధ ప్రాంతాల సోషల్ మీడియా మిత్రులు, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తో పాటు పలువురు ముందుకొచ్చి అటవీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ చేపట్టేందుకు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి తొలగించారు. దాదాపు 100 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రాక్టర్ ద్వారా రిజర్వ్ ఫారెస్ట్ వెలుపల వ్యర్థాలను వేశారు. గత 3 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. 2021 లో 20 మందితో, 2022 లో 40 మందితో, 2023 లో 100 మందితో ప్లాస్టిక్ లక్షమాల-3 తో ఈ కార్యక్రమాన్ని నేడు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు వివేకానందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో ఆకుల వెంకట రమణ హాజరై యువతలో ఉత్సాహం నింపి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయం పేర్కొన్నట్లు వారు తెలిపారు. డిఆర్వో వెంకట శేషయ్య, ఏబివో రాజేష్ రెడ్డి, బాలాయపల్లె ఫారెస్ట్ బీట్ ఉద్యోగులు, స్థానిక నందిపల్లె యువకులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమానికి ముందుండి నిర్వహించిన వివేకానందరెడ్డి, అరణ్య శేఖర్, కలువాయి గోవర్ధన్ రెడ్డి లాంటి ఎంతో మంది ముందుకొచ్చి పరిసరాలను పరిశుభ్రం చేయడం గొప్ప విషయంగా యువతకు వారు తెలిపారు.

## అంకాలమ్మకు పసుపు కుంకుమలతో పూజలు

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 5ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని రంపాడు వీధిలో వెలసిన కోట పోలేరమ్మ దేవాలయంలో పోరుమామిళ్ళ గ్రామస్తులు ఆదివారం బలిజకోట చిన్నకాపు, పెద్దకాపుభక్తులు పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్తో కలిసి బలిజకోట వీధి నుండి పసుపు కుంకుమలతో ఆలయం వరకు కాలినడకతో తీసుకువచ్చి అమ్మవారికి పూజలు చేశారు.యనమల కుటుంబ సభ్యులు వచ్చిన భకు_లకు దాదాపు 5 వేల లడ్లు పంపిణీ చేశారు.

## తుమ్మలబైలు, సిద్దవటం బీట్‌లో టాస్క్‌ఫోర్సు దాడులు

**27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

రాజంపేట అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని సానిపాయ, రాజంపేట రేంజిలలో టాస్క్‌ఫోర్సు పోలీసులు కూంబింగ్ చేపట్టారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పి చక్రవర్తి ఆదేశాలతో డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో ఆర్ఐలు సురేష్‌కుమార్‌రెడ్డి, చిరంజీవులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించింది. సానిపాయ బేస్‌క్యాంపు నుంచి ఆర్ఎస్ఐ విశ్వనాథ్ బృందం, తుమ్మలబైలు బీట్‌లోని సరస్వతి కటువ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు మోసుకొని వెళుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టేందుకు ప్రయత్నించారు. ఇంతలోపే వారు ఎర్రరందనం దుంగలను పడవేసి పారిపోయారు. సిద్దవటం బీట్‌పరిధిలోని చెంచెల చెలిమి వద్ద టాస్క్‌ఫోర్సు పోలీసులను చూసి ఎర్రచందనం దుంగలను మోసుకెళుతున్న స్మగ్లర్లు అక్కడే పడవేసి పరారయ్యారు. ఆర్ఎస్ఐ నరేష్ బృందం రోళ్లమడుగు ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. 2 ప్రాంతాల్లో 27 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక గొడ్డలి, 5 రంపాలు, వంటసామగ్రి స్వాధీనం చేసుకొన్నారు. టాస్క్‌ఫోర్సు సిఐ బాలక్రిష్ణ, ఎస్.ఐ మోహన్‌నాయక్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రేపే కనకాద్రిమ్మ తిరుణాల

పుల్లంపేట, మార్చి 5 ప్రభాతవార్త



పుల్లంపేట మండలంలో రామసముద్రం పంచాయతిలోని దేవరకొండ సమీపంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కనకాద్రిమ్మ తిరునాల అత్యంత వైభవంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం హోళిపండుగ పౌర్ణమినాడు ఈ కనకరుద్రమ్మ తిరునాలను నిర్వహించడం ఆనవాయితిగా వస్తోంది. రాజంపేట మండలం ఊటుకూరులో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని సోమవారం సాయంత్రం మేళతాళాల మధ్య అత్యంత వైభవంగా ఊరేగించుకొంటూ వెంకటరాజంపేట, రాజుగారిపల్లె, అనంతయ్యగారిపల్లె, పివిజిపల్లె, కొటాలపల్లె, రామసముద్రం మీదుగా దేవరకొండ దగ్గరున్న దేవాలయానికి అమ్మవారి విగ్రహాన్ని మంగళవారం తెల్లవారేటప్పటికి చేరుస్తారు. ఈ అమ్మవారు అనంతయ్యగారిపల్లెకు చెందిన నాగావారి ఆడబిడ్డగా ఈ ప్రాంతంలో నానుడి ఉంది. అందువల్ల ప్రతి సంవత్సరం అమ్మవారి విగ్రహాన్ని గుడివద్దకు తీసుకెళ్లేటప్పుడు ఆడబిడ్డ సాంగ్యంగా చీర, సారె పెట్టడం నాగావారి కుటుంబానికి ఆనవాయితిగా వస్తోంది. బుధవారం ఉదయాన్నే దేవాలయానికి చేరుకొన్న అమ్మవారిని ప్రతిష్ఠించి తిరునాలను ప్రారంభిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ అమ్మవారికి మొక్కుబడులను భక్తులు తీర్చుకొంటారు. రాజంపేట, కోడూరు, చిట్వేలి తదితర ప్రాంతాల నుంచి భక్తులు విరివిగా ఈ తిరునాలలో పాల్గొనడం ఆనవాయితి. ఉదయం నుంచి మొక్కుబడులు తీర్చుకొంటూ జంతుబలులను ఇవ్వడం జరుగుతోంది. మధ్యాహ్నం భోజన అనంతరం చాందిని బండ్లు, ట్రాక్టర్లతో, ఎడ్లబండ్లతో ఎంతో వైభవంగా అలంకరించుకొని ఒకరిని మించి మరొకరు దేదీప్యమానంగా వెలుగుతూ అమ్మవారికి తమ మొక్కుబడులను తీర్చుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా అమ్మవారి తిరునాలకు వచ్చే భక్తులకు పలువురు పలురకాలుగా అన్నదాన కార్యక్రమం, మంచినీటి వసతి కల్పించడం ఇంకా పలురకాల వసతులను పలువురు కల్పించడం జరుగుతుంది. దేవస్థానం వారు వివిధ రకాలైనటువంటి పండరిభజన తదితర పాటలతో అలరిస్తారు. పుల్లంపేట పోలీసులు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఆనవాయితిగా వస్తోంది. అయితే గతంలో ఈ తిరునాలకు ఆర్‌టిసివారు బస్సులు నడిపేవారు. అయితే రెండు మూడు సంవత్సరాల నుంచి బస్సులు నడపడం ఆపివేదయంతో కిక్కిరిసిన ఆటోల్లో భక్తులు అమ్మవారి తిరునాలకు చేరుకోవడంతో కొంత ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు భక్తులు పేర్కొంటున్నారు. ఈసారైన బస్సులను నడిపి భక్తులకు అనుకూలంగా ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ఆర్‌టిసి అధికారులను భక్తులు కోరుతున్నారు. తిరునాలకు వచ్చే వాహనాలను కూడా ప్రత్యేక పార్కింగ్‌లో నిలిచేవిధంగా తగు చర్యలు చేపడితే ఎలాంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని కూడా భక్తులు పోలీసువారిని కోరుతున్నారు.

# మల్లెంకొండ పై మంచి నీటి సమస్య పరిష్కారం

**సహకరించిన దాతలందరికీ ధన్యవాదాలు : చైర్మన్**

గోపవరం,మార్చి 5 ప్రభాతవార్త;



మండలంలోని మల్లెం కొండ పైన దీర్ఘకాలంగా ఉన్న మంచినీటి సమస్య ఎట్టి కేలకూ పరిష్కారం అయింది.మల్లెం కొండేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌గా ఎస్ రామాపురానికి చెందిన గోవిందరెడ్డి భాద్యతలను స్వీకరించి అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మల్లె కొండేశ్వరస్వామి బ్రంహోత్సవాలను పూర్తి చేశారు.స్వామి వారి కార్యక్రమంలో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.హాజరైన భక్తులందరికి సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు.అదే విదంగా కొండ పైనఎంతో కాలంగా మంచినీటి కోసం భక్తులు ఇబ్బందులకు గురైయ్యేవారు.ఈ మేరకు నూతన చైర్మెన్ గోవిందరెడ్డి అకుంటిత దీక్షతో దాతల సహకారంతో మంచి నీటి సమస్యను పరిస్కరించారు.వ్యయ ప్రయాసల కోర్చి మంచి నీటి సమస్యను పరిస్కరించడం,హాజరైన భక్తులందరికీ రుచి కరమైన అన్నదానం,తీర్ధ ప్రసాదాలను ఏర్పాటు చేయడం,కొండ పైన ఎటు వంటి తగాదాలు ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేసారు. చైర్మెన్ గోవిందరెడ్డి మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని భక్తులకు మెరుగైన సేవలను అందించా నన్నారు.ప్రతి సోమవారం భక్తులు కొండపైనున్న స్వామిని దరి ్శంచుకొంటారు.అటు వంటి భక్తుల విషయంలో కూడా ఎప్పటి కప్పుడు తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు.నాకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్సీ డిసి గోవిం దరెడ్డికి ఎమ్మెల్యే సుధ లకు ప్రత్యేక దన్యవాదాలను తెలిపారు.

## గండికోటను సందర్శించిన భవిత కేంద్రం చిన్నారులు

వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త :



వేంపల్లె భవిత కేంద్రం, పులివెందుల భవిత కేంద్రం చిన్నారులు ఆదివారం జమ్మలమడుగు సమీపంలోని గండికోటను సందర్శించారు. చిన్నారులు వెళ్లేందుకు వేంపల్లెకు చెందిన ఉషాకిరణ్ హైస్కూల్ ప్రిన్సిపల్ రమణారెడ్డి బస్సును ఏర్పాటు చేశారు. అదే విధంగా పిల్లలకు భోజన వసతిని సిరాజుద్దీన్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబరం ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో వీరారెడ్డి, ఐఈ కోఆర్డినేటరు కేశవరెడ్డిలు మాట్లాడుతూ పిల్లలందరిని కూడా ఆహ్లాదకరంగా గండికోట, మాధవరాయస్వామి దేవాలయం తీసుకువెళ్లి చూపించి పిల్లల్లో ఉత్సాహం కలిగేలా చేయడం అభినందనీయం అన్నారు. చిన్నారి జ్యూయ, అమ్మ, ఆఫ్రిన్ పుట్టినరోజు వేడుకలను అక్కడే ఘనంగా నిర్వహించారు. చిన్నారి ఇస్మాయిల్ పిల్లలందరికీ స్వీట్లు అందించారు. తల్లిదండ్రులు, చిన్నారులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు యశోద, ప్రకాశమ్మ, సుజాత, అబ్దుల్‌ఖాదర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ దేవతకు ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పత్యేక పూజలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:



మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీశ్రీ మారెమ్మ దేవత అమ్మవారికి ఆదివారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమారుడు ప్రణీత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన రామాపురం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ఉద్యోగి రంగారెడ్డి మారెమ్మ దేవతకు ఆదివారం బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్థులకు విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మారెమ్మ దేవత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతోనూ, రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఇనిస్టిట్యూట్ ఎన్నికల్లో యూనియన్ విజయకేతనం

నందలూరు, మార్చి 5 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని రైల్వే ఇనిస్టిట్యూట్ ఎన్నికల యూనియన్ విజయకేతనం ఎగురవేసింది. ముందు నుండి ఊహించని విధంగా జరిగింది. మొత్తం 322 ఓట్లకుగాను 263 ఓట్లు పోలయ్యాయి. ఉదయం నెమ్మదిగా సాగిన తర్వాత ఓటింగ్ పుంజుకుంది. యూనియన్ సెక్రటరిగా పోటీ చేసిన కె.విశ్వనాథ్ 174 ఓట్లు రాగా, సంఘ్ తరపున సెక్రటరి పోటీ చేసిన మూర్తికి 89 ఓట్లు రావడం జరిగింది. ఇనిస్టిట్యూట్ సెక్రటరి 85 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. జాయింట్ సెక్రటరి ఎం.శ్రీహర్ష 27 ఓట్ల మెజారిటీ, ట్రెజర్ మొర్త శ్రీనివాస 77 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని పోలింగ్ ఆఫీసర్ తెలిపారు. కార్యక్రమంలో జీఆర్‌పిఎస్ఐ విజయ్ నరసింహా, ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ భరత్‌కుమార్, ఎఎస్ఐలు శంకర్‌నాయక్, సుబ్బరాయుడు, హెడ్‌కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**బేపారి మహమ్మద్‌ఖాన్**

రాయచోటి, మార్చి 5ప్రభాతవార్త:



సమాజంలోని మనుషులు రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రాయచోటి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడం ప్రాణదానం చేసినట్లు అవుతుందని కావున అందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడం అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ మాట్లాడుతూ నా జన్మజన్మ సందర్భంగా నా తోటి మిత్రులు దాదాపు 25 మంది రక్తదానం చేయడం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజు రెహ్మాన్ ఆసుపత్రి సీనియర్ డాక్టర్ మహేశ్వర రాజు లయన్స్ క్లబ్ టౌన్ వ్యవస్థాపకుడు హరినాధ రెడ్డి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు వైద్య బృందం పాల్గొన్నారు.

# గంగమ్మా.. చల్లంగా చూడమ్మా..!!

వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త :



గంగమ్మా.. చల్లంగా చూడమ్మా.. అంటూ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలందరూ ఆదివారం గంగమ్మకు 101 బిందెల నీటిని పోసి తమ మొక్కును తీర్చుకున్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని గంగమ్మను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఈ ఏడాది బాగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మను వేడుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు శైలజ, రెడ్డెమ్మ, పద్మ, జ్యోతి, స్వాతి, సుజాత, ఊహ, ప్రియా, మల్లి, లక్ష్మి, రత్నాలు, పద్మిని, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన గంగమ్మ జాతర

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతరలో ఆదివారం భక్తులతో జాతరకు వచ్చిన భక్తులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా జాతర ముగిసిన 2వ ఆదివారం కావడంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ముడుపులు, బోనాలు, మొక్కులు సమర్పించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు రెడ్డి శేఖర అమ్మవారిని అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూలతో నిమ్మ పండ్లతో అలంకరించారు. జాతరలో ఆలయ కమిటీ ఛైర్మన్ నామాల నరసింహారెడ్డి, ఈవో రవీంద్ర రాజు అన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. జాతరలో మినరల్ వాటర్ భక్తులకు కల్పించారు. అర్చకులు ఆదిమూలం వంశీయులు చిన్నపంరెడ్డి శేఖర్, వేమయ్య, సుబ్బయ్యలు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరమ్మ, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఒక పుణ్యకార్యం : సిఐ విశ్వనాథ్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 5 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో రానున్న ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని క్రైస్తవ యువ నాయకుడు వేడుక సంతోష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విశ్వనాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాహార్తిని తీర్చేందుకు క్రైస్తవులు మొట్టమొదటిసారిగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరు ఏదోక రూపంలో సమాజసేవకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు. చక్కటి వాతావరణంలో పేదలకు తాగునీటిని అందజేయడం మరపురాని విషయమని ప్రయాణికులు తిరుపతి, రాజంపేట ప్రాంతాలకు వెళ్లేందుకు అనువైన స్థానంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అత్యంత గొప్ప విషయమని విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ యువజన సంఘం, సంఘస్థులు వేడుక సంతోష్, వేడుక రాజరత్నం, భాస్కర్, భాను, తిప్పన సాల్మన్‌తో పాటు క్రైస్తవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, ఎర్రావారిపాలెం, కేవీ పల్లి, కదిరి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 70 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ వైవీఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, కంటి వైద్యులు సురేష్‌బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిపల్లెలో గ్రామదేవతలకు పొంగళ్లు

రాజంపేట అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం భువనగిరిపల్లెలో మహిళలు గంగమ్మ, ఎల్లమ్మ, కనకదుర్గమ్మ, అంకాలమ్మలకు ఆదివారం పొంగళ్లు సమర్పించారు. ఆలయాలను కూడా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత 3వ ఆదివారం భువనగిరిపల్లె గ్రామానికి 4 దిక్కులా ఉన్న గ్రామదేవతలకు పొంగళ్లు పెట్టడం ఆనవాయితిగా వస్తోంది. అదేవిధంగా ఈ యేడాది కూడా గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో మహిళలు గ్రామదేవతలకు పొంగళ్లు సమర్పించారు. భువనగిరి కొండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామికి నలుగురు గ్రామ దేవతలు తోబుట్టువులుగా గ్రామస్థులు విశ్వసిస్తారు. అందుకే ప్రతి సంవత్సరం గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి పొంగళ్లు సమర్పించడం ఆనవాయితిగా కొనసాగుతోంది.

# లోకేష్ హామీలు ప్రజలు నమ్మరు

**బేపారి మహమ్మద్ ఖాన్**

రాయచోటి టౌన్, మార్చి 5, ప్రభాతవార్త :



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే అభివృద్ధితో కూడిన విప్లవాత్మక మార్పులతో ప్రజల ఆదరణ పొందుతున్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలలో 99% నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి అన్నారు వెనకబడిన రాయచోటి ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేయడం కోసం రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ల కృషితో జిల్లా కావడం జరిగిందన్నారు. లోకేష్ బాబు పుంగనూరులో పాదయాత్రలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే మదనపల్లి జిల్లా చేస్తాం అని చెప్పడం ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహమాన్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి భరోసా - ప్రగతికి హామీ

**డిఎంహెచ్ఓ కొండయ్య**

రాయచోటి, మార్చి 5, ప్రభాతవార్త :



ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి భరోసా ప్రగతికి హామీ అని జిల్లా వైద్యాధికారి కొండయ్య పేర్కొన్నారు రాయచోటి పట్టణంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నుండి గాలివీడు రోడ్డులోని గ్రూప్ థియేటర్స్ వరకు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు సైకిల్ తొక్కండి ఆరోగ్యంతో ఉండండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య మాట్లాడుతు, రక్తపోటు, షుగర్, కాన్సర్ మొదలగు జబ్బులు శారీరిక శ్రమ లేకపోవడం, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం వలన వ్యాప్తి చెందుతాయని, ప్రతి ఒక్కరూ శారీరక శ్రమతో కూడిన సైకిల్ తొక్కడం, ఉదయము వాకింగ్ చేయడం, యోగా, జిమ్ మొదలగు వ్యాయామాలు చేయడం వలన రక్తపోటు, షుగర్, మొదలగు వ్యాధులు కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ రియాజ్ బేగ్, సిహెచ్ఓ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్ బలరామరాజు, రాజగోపాల్, హెల్త్ సూపర్వైజర్స్ వెంకటేశ్వర్ రెడ్డి ,శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ,అర్బన్ పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శిల్పారామం.. నృత్య సంబరం

పులివెందుల, మార్చి 5, ప్రభాతవార్త :



పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నృత్య సంబరం నిర్వహించారు. కడపకు చెందిన హైకోర్టు న్యాయవాది జి.రవీంద్రనాథశర్మ సౌజన్యంతో మాస్టర్ సింహ ఎస్ఎస్ఎల్ డ్యాన్స్ స్టూడియోస్ చిన్నారులచే జానపదం, వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. బుట్టబొమ్మా, బుట్టబొమ్మా అంటూ సాగే ఈ పాటతో మొదలై పిల్లి కళ్ల పాప, ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్లా పిల్లా, బృందావనం నుండి కృష్ణుడు వచ్చాడే, హే రంజితమే, తదితర పాటలకు ప్రేక్షకుల నుండి విపరీతమైన స్పందన వచ్చింది. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సింహ, డాక్టర్ జి.రవీంద్రనాథశర్మ, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి**

**– ఉదయగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి**

బద్వేలు అర్బన్, మార్చి 05 ప్రభాతవార్త :



విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ఎటువంటి ఒత్తిళ్ళకు గురికాకుండా రాణించాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ మనో ధైర్యంగా ముందుకు వెళ్ళగలరని ఉదయగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ కత్తెరపల్లె రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేముల లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు రామలింగారెడ్డి, శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మైదుకూరు రోడ్‌లోని ఎన్ఎంఎస్ కళ్యాణ మండపంలో శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోల సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముందుగా సరస్వతీ దేవి అమ్మవారికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యకు మించిన ఆస్థి మరొకటి లేదన్నారు. అదే విధంగా సమాజం మరింత పురోగతి చెందాలన్నా, కుటుంబంలో పేదరికం పోవాలన్నా, సఖ్యత ఉండాలన్నా చదువు ఒక్కటే మార్గం అని, చదువుకు మించిన ఆస్థి మరొకటి లేదని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో, ఆశయంతో అనుకున్న లక్ష్యం కోసం పోటీపడి ప్రయత్నం చేయాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి, సమాజంలో జరిగే సంఘటనల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని,అనంతరం కళాశాల కరస్పాండెంట్ కత్తెరపల్లె రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి మన ఆలోచనలో రేపటి భవిష్యత్తుకు మార్గదర్శకాలని, విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉన్నత ఫలితాలు సాధించగలుగుతారన్నారు.ప్రతి విద్యార్థి నిజ జీవితంలో రాణించాలంటే కష్టపడి చదవడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. విద్యతో పాటు సేవా భావం, దాతృత్వం కూడా కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, కోప తాపాలను అదుపులో పెట్టుకొని ఓర్పు, నేర్పు, సహనంతోటి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు విద్యార్థులకు మంచి సందేశాలను అందజేశారు. విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి చేరుకున్నపుడే కళాశాలకు, అధ్యాపకులకు కూడా మంచి గుర్తింపు తెచ్చినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.